


శుక్రవారం | 6 | మార్చి | 2026 ◆ పేజీలు : 4


## భట్టి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మార్చి05(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, నందిని వారి కుమారుడు విక్రమాదిత్య,సాక్షి వివాహ వేడుకలు హైదరాబాదులోని శంషాబాద్ ఎయిర్పోర్ట్ వద్ద గురువారం వివాహ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## మల్లు వివాహ వేడుకల్లో పాల్గొన్న మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జీవి అరుణ్

**మధిర, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నందిని దంపతుల కుమారుడు సూర్య విక్రమాదిత్య – సాక్షి వివాహ వేడుక గురువారం శంషాబాద్ జిఎంఆర్ ఆర్వెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహం మహోత్సవ వేడుకకు మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్, ఉప కోశాధికారి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ యోగేష్కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యం బాబు తో కలిసి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో నూతన దాంపత్యాన్ని కొనసాగించాలని దీవించారు.



# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి
- భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాలి
- విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** విద్యార్థులు ఏలాంటి భయం, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌళిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, కోడిగుడ్డులు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం,

మిగతా 2 లో...

## పట్టణ పరిశుభ్రతే ప్రధాన ఎజెండా

### మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్

- పలు వార్డులను పరిశీలించిన చైర్ పర్సన్



**సత్తుపల్లి మార్చి05(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల స్వచ్ఛత.. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు, గురువారం ఆమె పలు వార్డులలో పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలో ఏమేమి అవసరాలు ఉన్నాయి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు ఉత్తమ పాలనలో భాగంగా,ప్రజా సౌకర్యార్థం

మిగతా 2 లో...

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

- పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వద్దు



**కల్లూరు మార్చి 05 ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ శ్రీకారం చుట్టారు. గురువారం మున్సిపాలిటీ పరిధి. 3 వ, 4 వ వార్డులలో కౌన్సిలర్లు దాసరి సుధా రాణి, భూక్య రాంబాయి తో కలిసి పర్యటించారు. హౌసింగ్ కార్పొరేషన్ రిటైర్డ్ ఏ ఈ ప్రేమేశ్వర రావు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల ను శాలువాలతో సన్మానించారు. పర్యటనలో భాగంగా నూతన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు నాలుగు వార్డులలో సమస్యలను ప్రజల వద్ద నుండి నేరుగా అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా

మిగతా 2 లో...

## పట్టణ పరిశుభ్రతే ప్రధాన ఎజెండా

(మొదటి పేజీ తరువాయి...)

నిమిత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే డ్రైనేజీలు, సిసి రోడ్లు,పరిశుభ్రత స్వచ్ఛత వంటి కార్యక్రమాలపై ప్రణాళికను రూపొందించి,ప్రజలకు ప్రజాపాలన అందించాలని పరిశీలించారు. నేటి నుంచి8,9,12,3,13,16 వార్డులలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారని, ప్రజలకు అవసరమయ్యే వాటిని గుర్తించి అభివృద్ధికి చేపడతామని అన్నారు. పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,అభివృద్ధికి సహాయపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, బండారు శరత్ చంద్ర, జగన్నాథం శ్రీను, జొన్నలగడ్డ లత, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఉప్పు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి...)

సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్లను ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు విద్యాబోధన ఎలా జరుగుతుందని అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారము మెనూ ప్రకారం సక్రమంగా అందాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన అంగన్వాడి కేంద్ర పనితీరు బాగుందని అన్నారు. పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం బాలింతలకు చిన్నారులకు ఇచ్చే కోడిగుడ్లను పరిశీలించి గుడ్ల పరిమాణం తక్కువగా ఉండటంతో సి డి పి ఓ నిర్మలా జ్యోతి తో చరవాణిలో మాట్లాడి గుడ్లు సరఫరా చేయు కాంట్రాక్టర్ తో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల పరిమాణం పెద్దగా ఉండే గుడ్లను సరఫరా చేయించాలని అన్నారు. చిన్నారులకు ఇచ్చే గుడ్ల పరిమాణం చిన్నగా ఉండటం వల్ల సరైన పోషకాహారం అందదు అన్నారు. పౌష్టిక ఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం చెయ్యొద్దని, నిర్లక్ష్యం చేస్తే ఎవర్నీ ఉపేక్షించేది లేదని అన్నారు. తిరువూరు క్రాస్ రోడ్ అంగన్వాడి కేంద్రం ఆహ్లాదకరంగా ఉందని పిల్లల హాజరు శాతం కూడా ఎక్కువగా ఉందని వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి నాలుగో వార్డ్ కౌన్సిలర్ భుక్య రాంబాయి అంగన్వాడి టీచర్ను అభినందించారు. అనంతరం ఎంపీపీ ఎస్ స్కూల్ ను సందర్శించి విద్యార్థుల కు అందించే మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి టీచర్ల పనితీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, టౌన్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, నాయకులు నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, రాజబోయిన శ్రీనివాసరావు, ఇబ్రహీం, మున్సిపాలిటీ సిబ్బంది మూడు రాము, పాగా శ్రీనివాసరావు, ఎం. బాబు గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్సిడీతో వ్యవసాయ డ్రోన్లు

- **వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర**



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే కాకుండా, సాగులో లేటెస్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు డ్రోన్లను 40% సబ్సిడీ తో ఇచ్చుటకు నిర్ణయించడం జరిగింది .రైతులకు శ్రమ తగ్గించి,దిగుబడి పెంచడమే ఈ పథకం వెనుక ఉన్నలక్ష్యం. ఒక్కో డ్రోన్ కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ లేదా గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇవ్వనున్నారు.ఈ పథకంలో మొదటి విడతలో భాగంగా మధిర డివిజన్ లో రెండు డ్రోన్లను సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుంది. నేరుగా రైతులకే కాకుండా, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలకు,మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరుగుతుంది వ్యవసాయంలో డ్రోన్ల తో పొలాల్లో పురుగుమందులు, సూక్ష్మపోషకాలను పిచికారీ చేయడానికి కేవలం నిమిషాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. దీనివల్ల సమయం దాదాపు 80 శాతం వరకు ఆదా అవుతుంది.అంతేకాకుండా, మందులు పంట అంతటా సమానంగా పడటం వల్ల పురుగుల ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుంది.కూలీల కోసం వెతకాల్సిన అవసరం లేకుండా, ఖర్చు కూడా భారీగా తగ్గుతుంది.ఈ పథకం కింద లబ్ధి పొందలనుకునే రైతులు తమ మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాల్లో సంప్రదించి దరఖాస్తు చెయ్యవచ్చు అక్కడ సబ్సిడీ శాతం, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు మంజూరు చేయబడును.

# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి





(మొదటి పేజీ తరువాయి...)

కూరలను పరిశీలించారు.విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్దం కావాలని హితబోద చేస్తూ, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు.

పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడిని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్ర లేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆర్యోగంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు.

మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్దమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి.సంధ్యారాణి,ఉపాధ్యాయులు సిహెచ్.ఎల్లిశ్వరి, జి.సంధ్యారాణి, కె.విజయలక్ష్మి , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై అవగాహన






**మధిర ప్రజా జ్యోతి** మధిర మండలం పీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ పృధ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆదేశాల మేరకు అడిషనల్ డీ ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ చంద్ నాయక్, డిప్యూటీ డీ ఎమ్ & హెచ్ ఒ డాక్టర్ వేణు మాధవరావు సూచనల మేరకు పాఠశాల యుక్త వయసు కల్గిన ఆడపిల్లలకు హ్యూమన్ పాపులోమా వైరస్(హెచ్ పి వి ) అనగా గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాదిపై సంపూర్ణ అవగాహన చేయమన్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం స్థానిక మధిర టీవీఎం స్కూల్ నందు 8,9,10వ తరగతి ఆడపిల్లలకు కాన్సర్ వ్యాది పై వైద్య బృందం సంపూర్ణముగా అవగాహన పరిచినారు.అదే విధంగా త్వరలో నిర్వహించబోయ హెచ్ పి వి వాక్సిన్ 14 సంవత్సరాల నిండి 15 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు (ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి, లిస్ట్ అవుట్ చేసిన ఏజ్ గ్రూప్) ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని వారు వివరించినారు అదే విధంగా పదవ తరగతి పిల్లల పరీక్షలు వ్రాసే వారికీ మానసిక దృఢత్వము ఏ విధంగా సిద్ద పడాలి అనే విషయం మాన శిక వైద్య సేవలు ఉచితంగా 14416 టోల్ ప్రీ నంబర్ కు మానసికంగా ఆరోగ్యం బాగా లేనప్పుడు కాల్ చేస్తే ఉచితం గా వైద్య సేవలు సెల్ ఫోన్ ద్వారా ప్రత్యేక వైద్య నిపుణులు సలహాలు ఇచ్చి ఉచితంగా మందులు వ్రాస్తా రు (ఫోన్ లోనే ప్రిస్కప్షన్ పెడతారు )అవి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఉచితం గా ఇస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, మధిర పల్లె దవఖాన వైద్యురాలు డాక్టర్ జాహ్నవి, టీవీఎం హెడ్ మాస్టర్ సత్యజిత్ రావు హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఆరోగ్య విస్తీర్ణఅది కారి (హెచ్ ఈఓ )యస్. గోవింద్ ఎఎన్ఎమ్ వి విజయ్ కుమారి పాఠశాల ఉపాధ్యాయులు ఎర్ర శ్రీనివాస రావు జీ వెంకట్రావమ్మ, ఆశ కార్యకర్త మార్తమ్మ పాల్గొన్నారు.

## బత్తుల కుటుంబాన్ని పరామర్శించిన మట్టా,రెహానా



**సత్తుపల్లి మార్చి 05(ప్రజా జ్యోతి)** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల బత్తుల పెద్ద వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. గురువారం ఆయన దశదినకర్మ కావటంతో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,కాలనీవాసులు ఉన్నారు.

## విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** హైదరాబాద్ లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క గారి కుమారుడు విక్రమాదిత్య వివాహ కార్యక్రమానికి ఎర్రుపాలెం మండలం నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహానికి హాజరు ఐ నవ వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పెద్దలు వెంకటాపురం సర్పంచ్,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబి సాంబశివరావు, మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్ మాజీ ఎంపీటీసీ,సగుర్తి కిషోర్, మండల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొక్క భాస్కరరావు తెలుగుదేశం పార్టీ వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,ఇనుపలూరి భాస్కరరావు, నంద్రు కిరణ్ కుమార్, తోటపల్లి బాలరాజ్, పాల్గొన్నారు

# మార్చ్ 6 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహణ
- ప్రతి కార్యాలయంలో పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలి
- మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు
- ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై జిల్లా అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మార్చి 6 నుంచి 15 వరకు గ్రామ, పట్టణంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలుపై గురువారం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని అన్నారు. మార్చి 6న ఉదయం 10 గంటలకు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ,ఫైల్ క్లియరెన్స్ అంశాలపై ప్రాధాన్యత తో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని, పాత ఫర్నీచర్ తొలగించాలని, దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఉన్న ఫైల్స్ 10రోజులలో క్లియర్ చేయాలన్నారు.పంచాయతీ,మున్సిపల్ శాఖ అధికారులు 10 రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ఉదయం డిఎల్ పిఓ, ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమీషనర్ ఫీల్డ్ లెవల్ లో తనిఖీలు నిర్వహిస్తూ ఎక్కడా రోడ్డుపై చెత్త లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వార్డు సభ్యులు, సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, మేయర్ వంటి ప్రజాప్రతినిధులను పూర్తి స్థాయిలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుద్ధ్యం పట్ల అత్యంత ప్రాధాన్యత కల్పించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మార్చి 12న జిల్లా స్థాయిలో సర్పంచ్, పట్టణాలలోని కౌన్సిలర్ లకు వర్క్ షాప్ నిర్వహిస్తున్నా మని, దీనికి ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్లు పని చేయాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ఇంచార్జి మంత్రి వర్యుల ఆధ్వర్యంలో జరిగే సన్నాహక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు,జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరిలో పశు వైద్య శిబిరం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి గ్రామంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరి వెంకటనారాయణ మరియు పశు వైద్య అధికారి డాక్టర్ అనంత్ హరీష్ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, చూడి పరీక్షలు, సాధారణ పశు వైద్య చికిత్సలు, పశువులకు అవసరమైన మందులు ఇచ్చుట, అవసరమైన పశువులకు మందులు అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ,జె వి ఓ రవి, వి ఏ భాష, మరియు వెటర్నరీ బృందం, రైతులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల జేష్ట కుమారుడు చిరంజీవులు సూర్య విక్రమాదిత్య సాక్షి దంపతుల వివాహ వేడుకకు జిఎంఆర్ ఎరిన ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మదిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంగడాల భాస్కరరావు విజయరావు తదితరులు పాల్గొని ఆశీర్వదించినారు.

## విద్యా కమీషన్ సిఫారసులపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి

- టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సమర్పించిన విద్యా విధాన పత్రం–2026ను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం మధిర కన్వీనర్ ఎ వినోద రావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్యలు డిమాండ్ చేశారు.ప్రాంతీయ కార్యాలయం మధిర నందు జరిగిన మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ కమిషన్ సిఫారసుల్లో కొన్ని ప్రభుత్వ విద్యారంగానికి మేలు చేసేవిగా ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులకు సంబంధించి కమీషన్ చేసిన సిఫారసులు చాలా వరకు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ఆ సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని, ఇలాంటి సిఫారసుల విషయంలో విద్యా కమీషన్ చైర్మన్ పునరాలోచించుకోవాలని కోరారు. కమీషన్ సిఫారసులు ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని పెంచేవిగా, ఎక్కువ మంది ఈ వృత్తిలోకి వచ్చే విధంగా ఉండాలంటే ఎక్కువ వేతనాలు ఉండాలనే జాతీయ విద్యా కమిషన్ (కొఠారి కమిషన్) సూచనలకు భిన్నంగా సిఫారసు చేశారని విచారం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు సాధించుకున్న అరకొర సౌకర్యాలను కూడా కమిషన్ చాలా ఎక్కువ అనే దష్టితో వ్యాఖ్యానించడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఇచ్చేవి కావని, రాష్ట్రంలోని ఉద్యోగులందరికి వర్తించేలా పీఆర్సీ సిఫారసుల మేరకే ఇస్తారని గుర్తుచేశారు. ఆ విషయాన్ని మరిచి వేతనాల తగ్గింపు, అప్రెంటిస్ విధానాన్ని సిఫారసు చేయడం ఏ మాత్రం సమర్థనీయం కాదని అభ్యంతరం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న వారి వేతనాలతో, సౌకర్యాలతో, పదోన్నతి అవకాశాలతో పోల్చి చూసినప్పుడు ఉపాధ్యాయుల వేతనాన్ని ఆర్థిక కోణంలో కాకుండా సామాజిక హోదా కోణంలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అనేక శాఖల్లో కిందిస్థాయి ఉద్యోగిగా నియామకమై పదవీ విరమణ పొందేలోపు ఉన్నతాధికారిగా పదోన్నతులు పొందగలిగే అవకాశముందని, ఉపాధ్యాయులు మాత్రం ఒకే హోదాతో పని చేస్తారని గుర్తుచేశారు. అందువల్ల వారికిచ్చే వేతనాన్ని ఆర్థికకోణంలో కొలవడం సరికాదని పేర్కొన్నారు.ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కేల్స్ రద్దు, వంద శాతం ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో యాభై శాతం రద్దు, ఉపాధ్యాయుల పదోన్నతులకు పని తీరును కొలమానంగా తీసుకోవాలనే సిఫారసుల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి సిఫారసులను కార్పొరేట్ సంస్కృతిలో భాగంగా చూడాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పాఠశాలల మౌలిక వసతుల విషయంలో ముఖ్యంగా ఇంటర్ వరకు మధ్యాహ్నభోజనం, విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ కేటాయింపు, శిశు కేంద్రీకృత విద్యా విధానం లాంటి సిఫారసులను స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అయితే కమిషన్ సిఫారసులతో విద్యారంగానికి ఒరిగేదేమిలేదని, వాటిని అమలు పరచడంలో ప్రభుత్వాల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.కమిషన్ సిఫారసులను అమలు చేయాలంటే ప్రస్తుతం ఉన్న 7.5 శాతం బడ్జెట్ ను 15% తగ్గకుండా పెంచాలని విద్యారంగానికి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం 15 శాతానికి తగ్గకుండా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రాంతీయ కార్యాలయం కోశాధికారి మహమ్మద్ రఫీ, మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం కాజా సునీత కోశాధికారి బి చెన్నయ్య కార్యదర్శులు జీబిఎంఎస్ రాణి జి విజయలక్ష్మి , డి.కవిత, చెడే రాణి మల్లరాజు వూట్ల కొండలరావు లంక నాగేశ్వరరావు, బొబ్బిళ్ళపాటి రమేష్ బాబు షేక్ లాల్ అహ్మద్, డి మహేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- వ్యకాస మండల కార్యదర్శి వడ్లమూడి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని తీర్థాల గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను గురువారం నాగేశ్వరరావు సందర్శించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. ఉపాధి పనిని సంవత్సరంలో 200 రోజులు కల్పించాలని,కొలతలతో పనిలేకుండా రోజుకు 600 రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున,పని ప్రదేశాల్లో టెంట్లు, మంచినీరు,మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. కార్మికులంతా సంఘాలకు అతీతంగా ఐక్యంగా ఉండి ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు కొప్పుల రామయ్య,ఉపేందర్,వ్యకాస నాయకులు బానోతు బాబు, లక్ష్మీ, వీరన్న,వెంకటేశ్వర్లు,ప్రమీల,నాగమణి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి డిస్పెన్సరీ వైద్యులకొరత వెంటనే భర్తీ చేయాలి

- జి ఏం కి వినతిపత్రం అందజేసిన ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి మార్చి05(ప్రజా జ్యోతి)** సెక్రటరీ జనరల్,మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సత్తుపల్లి డిస్పెన్సరీ నందు వైద్యుల కొరత, సిబ్బంది కొరత వుంది వెంటనే భర్తీ చేయాలి అని జి ఏం చింతల శ్రీనివాస్ కి ఐ.ఎన్.టి.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు క వినతి పత్రం ఆయన కార్యాలయంలో అందజేశారు. ము ఖ్యంగా ఐఈడి నామ్స్ ప్రకారం ఇద్దరు వైద్యులు,ఒక ఫిమేల్ డాక్టర్ ఉండాలి కానీ ఇక్కడ లేరు. ఈ మధ్యకాలంలో వచ్చిన ఫిమేల్ డాక్టర్ కూడా తన వ్యక్తి గత కారణాలవల్ల ఇక్కడ ఉన్న ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్ళినారు. ఇప్పుడు ఒక్క డాక్టరే ఉన్నారు కాబట్టి డిస్పెన్సరీ కి వచ్చే పేషెంట్స్, అధికారులు, వారి కుటుంబ సభ్యులు,కార్మికులు, వారి కుటుంబలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాబట్టి వెంటనే ఇక్కడ ఐఈడి నామ్స్ ప్రకారం డాక్టర్లను ఏర్పాటు చేయాలని జి ఏం చింతల శ్రీనివాస్ కు సంబంధిత అధికార దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరడంజరిగింది. ఈకార్యక్రమంలో కిష్టారం కోసం ఫిట్ సెక్రెటరీ బాలాజీ, డిఎల్ఆర్ ఇంచార్జ్ మురళీకృష్ణ,జేవిఆర్ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ సురేష్,సీతారామరాజు, శ్రీధర్,పొట్టి కిరణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు

- ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని అడిషనల్ డిసిపి ఏఆర్ కుమారస్వామి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల స్కూల్ చైర్ పర్సన్ శ్రీమతి నిషిత శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాస్కూల్ అడిషనల్ డిసిపి ఏఆర్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నార. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశా నిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.SSC విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతి అందజేశారు, పదో తరగతి పరీక్షకు వెళ్లే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్,జామెంట్రీ బాక్స్ అందజేశారు .అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంస్కృతిక నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.అడిషనల్ డీసీపీ ఏఆర్ పిల్లలకు స్వయంగా భోజనాలు వడ్డించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నరసయ్య, ఆర్ ఐ కామరాజు,స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీమంతం స్త్రీకి గొప్ప శుభకార్యం

- సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మ



**మధిర ప్రజా జ్యోతి** మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం స్త్రీలకు గర్భం దాల్చిన తర్వాత జరిగే మొదటి శుభకార్యం సీమంతం తల్లి ఆరోగ్యం కొరకు జరిగే సీమంత కార్యక్రమం అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యులు జరుపుతారు మాటూరుపేట గ్రామంలో అంగన్వాడి2 సెంటర్లో నేడు సర్పంచి చిలువేరు పూర్ణమ్మ చేతుల మీదగా గర్భిణీ స్త్రీలకు పసుపు,కుంకుమలు ఇచ్చి సాంప్రదాయమైన దుస్తులలో వారి అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు సర్పంచ్ చేతుల మీదుగా వారికి నూతన పట్టు వస్త్రాలను అందజేసి పదిమంది ముత్తైదువులచే వారికి ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సామినేని సంధ్య,ఆయా గొర్రెముచ్చు ప్రమీల, మహిళలు చిలువేరు సంపూర్ణమ్మ,గండ్ర సుజాత, మహిళలు పాల్గొన్నారు.చెమ్మగిల్లిన కళ్ళు తన తోబుట్టువుతో సమానంగా గ్రామంలో జరిగిన సీమంత కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి నూతన వస్త్రాలను బహుకరించిన సర్పంచ్ చిలువేరు పూర్ణమ్మను గర్భిణీ స్త్రీలు వారి అపురూపమైన ప్రేమతో సొంత అక్క లాగా భావించడం,వారి కళ్ళు కన్నీటితో చెమ్మగిల్లడం...చూసేవారికి ఆశ్చర్యాన్ని కలగజేసింది.

## ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు

**సత్తుపల్లి మార్చి05(ప్రజా జ్యోతి)**ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకుగురువారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సత్తుపల్లి లయన్స్ క్లబ్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ మేధ సహకారం తో జరిగిన వైద్య శిబిరంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు, షుగరు, బీపీ పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి సీ ఐ శ్రీహరి అద్వర్యం లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు పర్ఫెక్ట్ గా ఉంటే ప్రమాదాలు నివారించవచ్చని, ఎందరో చిన్నారుల ప్రాణాలు వారి చేతిలో ఉన్నాయని, ఈ విధంగా పరీక్షలు నిర్వహించటం వలన అర్హులు ఎంతమంది ఉన్నారు అనేది తెలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్, లయన్స్ క్లబ్, ప్రైవేట్ విద్యాసంస్థల నివాహకులు నాయుడు వెంకటేశ్వర రావు, ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, గోగడ రవి కుమార్,మురళి, శ్రీనివాసరావు, రత్నాకర్ , కాకతీయ నర్సింగ్ కాలేజీ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపల్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



**కల్లూరు, మార్చి 05: ప్రజా జ్యోతి** కల్లూరు పురపాలక కార్యాలయంలో చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం ప్రజాపాలన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మార్చి 06 తేదీ నుంచి జూన్ 12 వరకు అమలు చేయు 10 ముఖ్య అంశాలపై కౌన్సిలర్లు తో చర్చించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన 10 అంశాలను 20 వార్డుల్లో పకడ్బందీగా అమలు చేయాలని పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ ఫైళ్ల క్లియరెన్స్ వరకు అందరూ సమిష్టి గా పనిచేయాలి అని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, కార్మికులు భాగస్వాములుగా మొబైల్ యాప్ లో పురోగతి ట్రాక్ చేస్తామని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత వార్డుల్లో పూర్తి క్లీనప్ ప్రారంభ పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ ప్రజల అర్జీలు100% పరిష్కారం ఆరోగ్యం వైద్య శిబిరాలు, ఆసుపత్రుల మెరుగుదల అరైవ్-అ లైవ్ రోడ్డు భద్రత, మరమ్మత్తు పనులు సంక్షేమం పథకాలు అందరికీ వివరణ పిల్లల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు రైతు సంక్షే మం: వ్యవసాయ సహాయం, నీటి సరఫరా విద్య పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు యువత క్రీడలు శిక్షణ కేంద్రాలు మహిళలు పర్యావరణం అను అంశాలు సమావేశం ముందస్తు అమలు కు మార్గదర్శకంగా నిలిచిందని, కల్లూరును నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపల్ కమీషనర్ ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు, వార్డుల కౌన్సిలర్లు , బిల్ కలెక్టర్ , మెప్మా రిసోర్స్ పర్సన్స్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ వేతన బకాయిలు వెంటనే చెల్లించండి ఏఐటీయూసీ



**కల్లూరు మార్చి 05: ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ కార్మికులకు ఏడు నెలల వేతన బకాయిలు ,మెప్మా రిసోర్స్ పర్సన్ లకు 9 నెలల వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ గురువారం కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ చైర్మన్ , కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. తొమ్మిది నెలలుగా వేతనాలు అందక కుటుంబ ఆర్థిక భారం మోయలేక అప్పులు పాలు అవుతున్నామని రోజు వారి జీవనం గడవక అష్ట కష్టాలు పడుతున్నామని కమిషనర్ కు రామదుర్గారెడ్డి చైర్మన్కు మోహన్ నాయక్ లకు మొరపెట్టుకుంటూ మున్సిపాలిటీ కార్మికులు మరియు రిసోర్స్ పర్సన్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విడివిడిగా వినతి పత్రాలు అందజేశారు. ఈనెల 19వ తేదీ కల్లా వేతనాలు అందించనిచో నిరవధిక సమ్మెకు వెళతామని అధికారులకు తెలియపరిచారు .ఈ విషయమై చైర్ పర్సన్ మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మరియు మంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు దామాల దయాకర్ రావు మున్సిపాలిటీ కార్మిక సంఘ జిల్లా నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజీర్మియా, లక్కినేని ప్రవీణ్ , మెప్మా రిసోర్స్ పర్సన్ లు కుమారి, పద్మ, శివ నాగలక్ష్మి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

## మా సుబాబుల్ లను మేమే అమ్ముకుంటాం

- భూ నిర్వాసిత రైతుల ఆవేదన.



**కారేపల్లి, మార్చి 5, ప్రజా జ్యోతి:**మా భూముల్లో సాగుచేసిన సుబాబుల్ పంటను మేమే అమ్ముకుంటామని మాకు హక్కులు కల్పించేలా చూడాలని బాధిత రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పోలీస్ స్టేషన్ రహదారిపై గురువారం చీమలపాడు గ్రామానికి చెందిన బాధిత రైతులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీటి కాలవ త్రవ్వకాల్లో భాగంగా మేము కోల్పోయిన భూములకు సంబంధించి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి స్వాధీనం చేసుకుందన్నారు.ఆ భూముల్లో 60 మంది రైతులు సుబాబుల్ తోట సాగు చేశారన్నారు. వాస్తవానికి మాకు ఎకరాకు మూడు లక్షల రూపాయలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. అయితే ప్రభుత్వం పట్టాదారు భూములకు ఒక ధర, మిగతా వాటికి 1,38,000 చెల్లించారన్నారు. దీంతో మాకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. మేము వాటి సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామన్నారు. అయితే ఈ సంవత్సరం ఆ భూములలో ఉన్నటువంటి మేము సాగుచేసిన సుబాబులను మేమే అమ్ముకుంటాము, అందుకు ప్రభుత్వం వారు మాకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఈ విషయమై కారేపల్లి ఎస్సై బైరి గోపిని వివరణ అడగగా గత నెల 28వ తేదీన ఇరిగేషన్ ఏఈ రంజిత్ కుమార్ నలుగురు రైతులతో పాటు మరికొందరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఆయన తెలిపారు. మా రైతులపై ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రైతులు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం



**కారేపల్లి, మార్చి 5, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళిక పై గురువారం సింగరేణి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే అంశంపై ఎంపీడీవో పి. శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈరోజు నుంచి మార్చి 15వ తారీకు వరకు పది రోజులు గ్రామాలలో వీధులు, గ్రామ పరిసరాలు శుభ్రంగా చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలు ను పరిశుభ్రంగా తీసిదిద్దాలి, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్న రికార్డులను పూర్తి చేయాలి. గ్రామాలలో కూడలిలో పరిశుభ్రత చేపట్టాలి. ఈ పది రోజులు గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి అధికారి పని చేయాలని వారు సూచించారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయాలని గ్రామస్థాయి అధికారులు, సర్పంచులు, పాలకమండలి సభ్యులు, ప్రజలు గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని వారి పేర్కొన్నారు. ఈ పది రోజులలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేయుట కొరకు ఆకస్మితికంగా ఉన్నత అధికారులు వస్తారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ లు బి. నాగేంద్రబాబు, జి. స్వప్న,గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.